# యోబు గ్రంథము

## యోబు 1వ అధ్యాయము

1 ఊజు దేశమునందు యోబు అను ఒక మనుష్యుడుండెను. అతడు యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై
దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. 2 అతనికి ఏడుగురు కుమారులును
ముగ్గురు కుమార్తెలును కలిగిరి. 3అతనికి ఏడువేల గొఱ్ఱెలును మూడువేల ఒంటెలును ఐదువందల జతల
యెడ్లును ఐదు వందల ఆడు గాడిదలును కలిగి, బహుమంది పనివారును అతనికి ఆస్తిగా నుండెను గనుక
తూర్పు దిక్కు జనులందరిలో అతడే గొప్పవాడుగా నుండెను. 4 అతని కుమారు లందరు వంతుల చొప్పున
అనుదినము ఒకరికొకరు తమ తమ యిండ్లలో విందు చేయనై కూడునప్పుడు తమ ముగ్గురు అక్కచెల్లెండ్రు
తమతో కలిసి అన్నపానములు పుచ్చుకొనవలెనిన వారిని పిలిపించుచు వచ్చిరి. 5 వారి వారి
విందుదినములు పూర్తికాగా యోబు, తన కుమారులు పాపముచేసి తమ హృదయములలో దేవుని దూషించిరేమో
అని వారిని పిలువనంపించి వారిని పవిత్ర పరచి, అరుణోదయమున లేచివారిలో ఒక్కొకని నిమిత్తమై దహనబలి
నర్పించుచు వచ్చెను. యోబు నిత్యము ఆలాగున చేయుచుండెను. 6దేవదూతలు యెహోవా సన్నిధిని
నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. 7 ఆ దినమున అపవాది యగువాడు వారితో కలిసి
వచ్చెను. 8యెహోవా – నీవు ఎక్కడ నుండి వచ్చితివని వానినడుగగా అపవాది – భూమి మీద ఇటు అటు
తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను. 9అందుకు యెహోవా
– నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా? అతడు యథార్థ వర్తనుడును న్యాయవంతుడునై
దేవునియందు భయభక్తులు కలిగి చెడు తనము విసర్జించినవాడు, భూమిమీద అతని వంటి వాడెవడును
లేడు. 10 అనిఅడుగగా అపవాది – యోబు ఊరకయే దేవునియందు భయభక్తులు కలవాడాయెనా? 11
నీవు అతనికిని అతని యింటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివి గదా? నీవు
అతని చేతిపనిని దీవించుచుండుటచేత అతని ఆస్తి దేశములో బహుగా విస్తరించియున్నది.
12అయినను నీవు ఇప్పుడు నీ చేయి చాపి అతనికి కలిగిన సమస్తమును మొత్తిన యెడల అతడు నీ ముఖము
ఎదుటనే దూషించి నిన్ను విడిచిపోవును అని యెహోవాతో అనగా 13 యెహోవా – ఇదిగో అతనికి
కలిగిన సమస్తమును నీ వశమున ఉన్నది; అతనికి మాత్రము ఏ హానియు చేయకూడదని అపవాదికి సెలవియ్యగా
వాడు యెహోవా సన్నిధి నుండి బయలువెళ్లెను. ఒక దినమున యోబు కుమారులును కుమార్తెలును తమ
అన్నయింట భోజనము చేయుచు ద్రాక్షారసము పానము చేయుచు నుండగా ఒక దూత అతనియొద్దకు వచ్చి
14– ఎద్దులు నాగలి దున్నుచు గాడిదలు వాటి సమీపమున మేయుచునుండగా షెబాయీయులు వాటిమీద
పడివాటిని పట్టుకొని పోయి15 ఖడ్గముతో పనివారిని హతము చేసిరి. జరిగినది నీకు తెలియజేయుటకు
నేనొక్కడనే తప్పించుకొని వచ్చియున్నా ననెను. 16 అతడు ఇంక మాటలాడుచుండగా మరియొకడు వచ్చి
–దేవుని అగ్ని ఆకాశమునుండి పడి గొఱ్ఱెలను పనివారిని రగులబెట్టి కాల్చివేసెను; దానిని నీకు తెలియజేయుటకు
నేనొక్కడనే తప్పించుకొని వచ్చియున్నానెను. 17 అతడు ఇంక మాట లాడుచుండగా మరియొకడు వచ్చి

– కల్దీయులు మూడు సమూహములుగా వచ్చి ఒంటెలమీద పడి వాటిని కొనిపోయి ఖడ్గము చేత పనివారిని
చంపిరి; నీకదానిని తెలియజేయుటకు నేనొక్కడనే తప్పించుకొని వచ్చియున్నాననెను 18 అ త్ డ్ ం
మాటలాడు చుండగా వేరొకడు వచ్చి – నీ కుమారులును నీ కుమార్తెలును తమ అన్న యింట భోజనముచేయుచు
ద్రాక్షారసము పానము చేయుచుండగా। 19 గొప్ప సుడిగాలి అరణ్యమార్గముగా వచ్చి ఆ యింటిని
నాలుగు మూలలును కొట్టగా అది యౌవనస్థుల మీద పడినందున వారు చనిపోయిరి; దానిని నీకు
తెలియజేయుటకు నేనొక్కడనే తప్పించుకొని వచ్చియున్నాననెను. 20 అప్పుడు యోబు లేచి తన పై
వస్త్రమును చింపుకొని తలవెండ్రుకలు గొరిగించుకొని నేలమీద సాష్టాంగపడి నమస్కారముచేసి ఇట్లనెను
21 – నేను నా తల్లిగర్భములో నుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లెదను;
యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొని పోయెను, యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక.।22 ఈ
సంగతులలో ఏ విషయమందును యోబు ఏ పాపమును చేయలేదు, దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు.

# Job 1

1There was a man in the land of Uz, whose name was Job; and that man was perfect and upright, and one that feared God, and eschewed evil.

2And there were born unto him seven sons and three daughters.

3His substance also was seven thousand sheep, and three thousand camels, and five hundred yoke of oxen, and five hundred she asses, and a very great household; so that this man was the greatest of all the men of the east.

4And his sons went and feasted in their houses, every one his day; and sent and called for their three sisters to eat and to drink with them.

5And it was so, when the days of their feasting were gone about, that Job sent and sanctified them, and rose up early in the morning, and offered burnt offerings according to the number of them all: for Job said, It may be that my sons have sinned, and cursed God in their hearts. Thus did Job continually.

6Now there was a day when the sons of God came to present themselves before the LORD, and Satan came also among them.

7And the LORD said unto Satan, Whence comest thou? Then Satan answered the LORD, and said, From going to and fro in the earth, and from walking up and down in it.

8And the LORD said unto Satan, Hast thou considered my servant Job, that there is none like him in the earth, a perfect and an upright man, one that feareth God, and escheweth evil?

9Then Satan answered the LORD, and said, Doth Job fear God for nought?

10Hast not thou made an hedge about him, and about his house, and about all that he hath on every side? thou hast blessed the work of his hands, and his substance is increased in the land.

11But put forth thine hand now, and touch all that he hath, and he will curse thee to thy face.

12And the LORD said unto Satan, Behold, all that he hath is in thy power; only upon himself put not forth thine hand. So Satan went forth from the presence of the LORD.

13And there was a day when his sons and his daughters were eating and drinking wine in their eldest brother's house:

14And there came a messenger unto Job, and said, The oxen were plowing, and the asses feeding beside them:

15And the Sabeans fell upon them, and took them away; yea, they have slain the servants with the edge of the sword; and I only am escaped alone to tell thee.

16While he was yet speaking, there came also another, and said, The fire of God is fallen from heaven, and hath burned up the sheep, and the servants, and consumed them; and I only am escaped alone to tell thee.

17While he was yet speaking, there came also another, and said, The Chaldeans made out three bands, and fell upon the camels, and have carried them away, yea, and slain the servants with the edge of the sword; and I only am escaped alone to tell thee.

18While he was yet speaking, there came also another, and said, Thy sons and thy daughters were eating and drinking wine in their eldest brother's house:

19And, behold, there came a great wind from the wilderness, and smote the four corners of the house, and it fell upon the young men, and they are dead; and I only am escaped alone to tell thee.

20Then Job arose, and rent his mantle, and shaved his head, and fell down upon the ground, and worshipped,

21And said, Naked came I out of my mother's womb, and naked shall I return thither: the LORD gave, and the LORD hath taken away; blessed be the name of the LORD.

22In all this Job sinned not, nor charged God foolishly.